**శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి, తణుకు**

**2025-26**

**General Telugu సాధారణ తెలుగు**

**Semester – II – సాహితీ కుసుమాలు**

**పాఠ్య ప్రణాళిక**

యూనిట్ల సంఖ్య 5 పీరియడ్ల సంఖ్య: 60

**అభ్యసన లక్ష్యాలు**

1. ప్రాచీన తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమైన పురాణప్రక్రియ విశిష్టతను, తెలుగువారి జీవనవిధానంలో భాగమైన భాగవత కథామాధుర్యాన్నీ తెలుసుకుంటారు. తెలుగుల పుణ్యపేటి అయిన పోతన రచనాశైలిని, తెలుగుభాషాభివ్యక్తి సౌందర్యాన్నీ అవగతం చేసుకుంటారు.

2. తెలుగు కావ్యప్రక్రియా సౌందర్యాన్నీ, కంకంటి పాపరాజు కవితావైశిష్ట్యాన్నీ, రామాయణ రామణీయకతను తెలుసుకుంటారు.

3. తెలుగులో నవలాప్రక్రియను గురించి, ప్రసిద్ధ నవలా రచయిత అయిన కేశవరెడ్డి రచనాశిల్ప విశేషాలనూ గ్రహిస్తారు.

4. తెలుగులో నాటక ప్రక్రియ గురించి, జనరంజకమైన గురజాడవారి కన్యాశుల్క నాటక వైశిష్ట్యాన్నీ అవగతం చేసుకుంటారు.

5. తెలుగువారి తరతరాల జానపద కళారూపాల ప్రాధాన్యాన్ని తెలుసుకుంటారు.

6. తెలుగులో ప్రసిద్ధమైన ఛందస్సు, అలంకారాల విశేషాలు తెలుసుకుంటారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి.**

**బి.ఏ, బి. ఎస్. సి., బి. కాం. తదితర ప్రోగ్రాములు (నాలుగు సంవత్సరాల వ్యవధి)**

**సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక 2025-2026 విద్యా సంవత్సరం నుంచి అమలు**

**General Telugu - సాధారణ తెలుగు**

**Semester – II – సాహితీ కుసుమాలు**

**పాఠ్య ప్రణాళిక**

I. గజేంద్రమోక్షం – పోతన - (ఆంధ్ర మహాభాగవతం – అష్టమస్కంధం – 86-105 పద్యాలు) ("కలడందురు దీనుల యెడ ... నుంచి "వినువీధిం జనుదేర గాంచి రమరుల్..." అనే పద్యం వరకు)

పోతన – కవిపరిచయం, రచనాశైలి

గజేంద్రమోక్షం – పాఠ్యాంశం, సందేశం

II. సీతాసాంత్వనం – కంకంటి పాపరాజు – (ఉత్తరరామాయణము – షష్ఠాశ్వాసము – 311 – 325 వరకు)

( "యతి మూర్ధన్యు .... ..." నుంచి "......తొల్లి బుధులాడిన మాటలు విన్నుతెల్పెదన్" వరకు)

కంకంటి పాపరాజు – కవిపరిచయం, రచనాశైలి

సీతాసాంత్వనం – పాఠ్యాంశం, సందేశం

III. 'అతడు అడవిని జయించాడు' (నవల – సంక్షిప్త పరిచయం) - డా. కేశవరెడ్డి

డా. కేశవరెడ్డి – రచయిత పరిచయం, రచనాశైలి

'అతడు అడవిని జయించాడు' నవల – సారాంశం, సందేశం

IV. 'గురుశిష్యులు' (కన్యాశుల్కం నాటకం – ద్వితీయాంకం)– గురుజాడ వేంకట అప్పారావు

గురజాడ వేంకట అప్పారావు – రచయిత పరిచయం, రచనాశైలి

'గురుశిష్యులు' పాఠ్యాంశం – సారాంశం, సందేశం

V. జానపద కళారూపాలు (ఆంధ్రుల జానపద విజ్ఞానం – జానపదకళలు) – డాక్టర్ ఆర్వీయస్ సుందరం

రచయిత పరిచయం, తెలుగువారి జానపద కళారూపాల పరిచయం

తోలుబొమ్మలాట, యక్షగానం, బుర్రకథ, కోలాటం & తప్పెటగుళ్ళు

**అలంకారాలు**

అర్థాలంకారాలు : ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, స్వభావోక్తి, అర్థాంతర వ్యాస, అతిశయోక్తి, శ్లేష.

శబ్దాలంకారాలు: వృత్యనుప్రాస, ఛేకానుప్రాస, లాటానుప్రాస, అంత్యానుప్రాస

ఛందస్సు

వృత్తాలు: ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము

జాతులు : కందం

ఉపజాతులు : సీసం, ఆటవెలది, తేటగీతి.

**ఆధార గ్రంథాలు/వ్యాసాలు**

1. ఆంధ్ర మహాభాగవతం – బమ్మెర పోతన – తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి ప్రచురణ

2. ఉత్తర రామాయణము –కంకంటి పాపరాజు – సి.వి కృష్ణా బుక్ డిపో(1951), మద్రాసువారి ప్రచురణ .

3. అతడు అడవిని జయించాడు – డా. కేశవరెడ్డి (2015) – విశాలాంధ్ర ప్రచురణలు.

4. కన్యాశుల్కం – గురజాడ వేంకట అప్పారావు – జయంతి పబ్లికేషన్స్ (1991)

5. జానపద కళారూపాలు – డా. ఆర్వీయస్ సుందరం – పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం(2018), హైదరాబాదు.

**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు**

1. పోతన పద్యరచనాశైలిని పరిశీలించడం, శబ్దాలంకార ప్రయోగాలను గుర్తించడం.

2. కంకంటి పాపరాజు రచనా శైలిని, పాత్రల మనస్తత్వ చిత్రణను పరిశీలించడం

3. తెలుగునవలా సాహిత్యంలో కేశవరెడ్డి నవల ప్రత్యేకతలను గుర్తించడం

4. ఈ పాఠ్యాంశం ఆధారంగా రంగస్థలంపై ప్రదర్శన చేయించడం, సామాజికాంశాలపై నాటికలను రూపొందించడం

5. స్థానిక జానపదకళారూపాలపై నివేదిక తయారుచేయడం, కళారూపాలను ప్రదర్శించడం

**అభ్యసన ఫలితాలు**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1.భక్తితత్త్వాన్ని తెలుసుకుంటారు. పోతన రచనాశైలిని, తెలుగుభాషాభివ్యక్తి సౌందర్యాన్నీ అవగతం చేసుకుంటారు.

2. తెలుగు కావ్యప్రక్రియా సౌందర్యాన్నీ, కంకంటి పాపరాజు కవితావైశిష్ట్యాన్నీ, రామాయణకావ్యంలోని కరుణరసాత్మక సన్నివేశ చిత్రణను అర్థం చేసుకుంటారు.

3. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటారు. జీవకారుణ్యభావనలను గ్రహిస్తారు.

4. విద్యావ్యవస్థలో ఎదురయ్యే సవాళ్ళను, మార్పులను, విద్యార్థుల వ్యక్తిగత వైవిధ్యాలనూ తెలుసుకుంటారు.

5. తెలుగువారి తరతరాల జానపద కళారూపాల ప్రాధాన్యాన్ని తెలుసుకుంటారు.

6. తెలుగులో ప్రసిద్ధమైన ఛందస్సు, అలంకారాల విశేషాలు తెలుసుకుంటారు

**శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి, తణుకు**

**2025-26 General Telugu సాధారణ తెలుగు**

**Semester – II – సాహితీ కుసుమాలు**

**మాదిరి ప్రశ్నా పత్రం**

**<u>అ – విభాగము</u>**

ఈ క్రింది ఇవ్వబడిన ప్రశ్నలలో ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5×4=20 మా.

1. ఈ క్రింది పద్యములలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించండి.

i). సిరికిం జెప్పడు.............. గజ ప్రాణావనోత్సాహియై.

ii). రాజకులాభిరాముడగు............... మీరలందఱున్.

2. గజేంద్ర మోక్షం పాఠ్యభాగంలో గజేంద్రుని ఆవేదనను వర్ణించండి.

3. డా. కేశవరెడ్డి పరిచయం రాయండి.

4. ఈ క్రింది వానిలో ఒక దానికి సంబంధించిన లక్షణములను ఉదాహరణ సహితంగా రాయండి.

i). మత్తేభము ii) కందం

5. ఈ క్రింది వానిలో ఒక అలంకారమునకు లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి.

i). ఉపమాలంకారము ii) అంత్యాను ప్రాసం

6. గిరీశం ఇంగ్లీషు భాషా ప్రావీణ్యం గురించి తెలియజేయండి.

7. కోలాటం 8.బుర్రకథ

**<u>ఆ – విభాగము</u>**

9. క్రింద ఇవ్వబడిన ప్రశ్నలు అన్నిటికీ సమాధానములు రాయండి అంతర్గత ఛాయిస్ 5×8=40 మా.

లా వొక్కింతయు లేదు; ధైర్యము విలోలంబయ్యెఁ; బ్రాణంబులున్

ఠావుల్ దప్పెను; మూర్ఛ వచ్చెఁ; దనువున్ డస్సెన్, శ్రమం బయ్యెడిన్,

నీవే తప్ప నితఃపరం బెఱుఁగ; మన్నింపం దగున్ దీనునిన్,

రావే యీశ్వర! కావవే వరద; సంరక్షింపు భద్రాత్మకా!

**లేదా**

శివుకోదండము ద్రుంచె వాలి నడఁచె జేపట్టె సుగ్రీవుని

బ్లవగశ్రేణుల నేలె క్షార జలధి బంధించెఁ బౌలస్త్యునా

హవభూమిక్ దెగటార్చె నీవనితకై యర్కాన్వయస్వామి యa

ట్టివధూటిక్ బెడఁ బాసి నిల్పఁగఁ గలండే తాల్మి చిత్తంబునన్,

10. గజేంద్రమోక్ష పాఠ్యభాగ సారాంశమును మీ సొంతమాటల్లో రాయండి

**లేదా**

సీతా సాత్వనం పాఠ్యభాగ ఆధారంగా కంకంటి పాపరాజు కవితా శైలిని విశ్లేషించండి

11. అతడు అడవిని జయించాడు నవల సంక్షిప్త సారాంశమును రాయండి.

**లేదా**

పాఠ్యభాగ ఆధారంగా డాక్టర్ కేశవరెడ్డి రచన శైలి గురించి రాయండి.

12. కన్యాశుల్కం నాటకంలో నీ ఏవైనా మూడు పాత్రలను పరిచయం చేయండి

**లేదా**

గురజాడ అప్పారావు గారు గిరీశం పాత్రను మలచిన తీరును విశ్లేషించండి.

13. జానపద కళారూపాల గురించి డాక్టర్ ఆర్ వి ఎస్ సుందరం గారి కృషిని వివరించండి.

**లేదా**

కోలాటం, తోలుబొమ్మలాట లను గురించి రాయండి.